# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 05, మార్చి 2024 పేజీలు - 8


## బాహుపేటలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ జయశ్రీ




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని బాహుపేట గ్రామంలో సోమవారం రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ మెడికేర్ యూనిట్ వారి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. డాక్టర్ చల్ల జయశ్రీ వైద్య బృందం మొత్తం 89 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉంచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు డి.బాలాజీ, సభ్యులు ఉపేందర్ రావు, స్పందన, వెంకమ్మ, లావణ్య, రేణుక, ఇమ్మడి మోహన్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న మట్టి దందా

### అధికారుల పర్యవేక్షణ కొరవడంతో దళారుల ఇష్టారాజ్యం

నూతనకల్, మేజర్‌న్యూస్ : సహజ సంపదపై అధికారుల దృష్టి లోపించడంతో పచ్చగా నిండుగా కనిపించాల్సిన మండల పరిధిలోని కొండలు గుట్టలు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి.వాటి ఆధారంగా జీవిస్తున్న వన్యప్రాణులకు సైతం నిలువ నీడ లేకుండా పోతుంది. మండల పరిధిలోని వెంకేపల్లి,యడవెల్లి గ్రామాల మధ్య గల సుమారు 80 ఎకరాల్లో గుట్టలు వ్యాపించి ఉన్నాయి. ఇందులో 55 నుండి 60 ఎకరాల్లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు అంచనా, కాగా నల్లరాయితో, పచ్చని చెట్లతో, తీగ మొక్కలతో అల్లుకుపోయి ఉన్నదని, దీనివెంట వెంకేపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలకు ప్రభుత్వం అందించిన సుమారు 7 ఎకరాల భూమి ఉంది.అదే సర్వే నెంబర్ లో మరో నలుగురు రైతులకు ఐదు ఎకరాల పట్టా భూమి ఉంది. ఎడవెల్లి గ్రామానికి చెందిన యాదవులకు సుమారు 20 ఎకరాల సీలింగ్ భూమి ఉండదని ఇదంతా వర్షాధార పంటల సాగుకు అనుకూలమయిన భూమి కాగా గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది లేకపోవడంతో గుట్టలపై అక్రమార్కుల కన్ను పడి వెంకేపల్లి వైపు గుట్టలపై పట్టా కలిగిన రైతులకు సాగుభూమి చేస్తామని మాయమాటలు చెప్పి కొందరు మట్టి దందా మొదలుపెట్టి వారానికి ఒకరు చొప్పున మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.తద్వారా యంత్రాలతో ఇష్టారీతిన గుట్టలను త్రవ్వేస్తుండడంతో అందులో దాక్కున్న వన్యప్రాణులు పారిపోతూ రైతుల పంట పొలాలను, చేలను నాశనం చేస్తున్నాయి. మట్టిని తరలించడానికి ఎస్సారెస్పీ కాలువను సైతం పూడ్చి వేసి దళారులు రహదారిని ఏర్పాటు చేసుకొని దందాలు కొనసాగిస్తున్నారు. మట్టి తరలించడానికి గ్రామపంచాయతీ,రెవెన్యూ, భూగర్భజల వనరులు, అటవీ శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా మట్టి దందా చేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులు





మిగతా 2లో

## ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన





*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. దానివల్ల దరఖాస్తుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన సమయంలో పరిష్కరించాల్సిన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లా స్థాయితో పాటు కిందిస్థాయి అధికారులు సైతం ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ పిలిపించుకొని వాటి పరిష్కారానిక జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. రెవిన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

### పోలీస్ గ్రీవెన్స్‌డేలో

## పలు ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

### పోలీస్ అధికారులు బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 41 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రొజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, వృద్ధులు, భార్య భర్తల మధ్య విభేధాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణిలో ప్రజా సమస్యల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తూ బాధితుల ప్రతి సమస్యకు స్పందిస్తూ పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశాలతో, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### అభివృద్ధి పేరుతో

## మున్సిపాలిటీ నిధులు దుర్వినియోగం

### బొమ్మల పేరుతో సిద్దిపేట గుత్తేదారులు దండుకున్నారు

### విచారణ చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు ఆరోపణ

### కలెక్టర్, మంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతాం

### మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మున్సిపాలిటీలో గత రెండు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిలో అనేక అక్రమాలు జరిగినాయి అని సోమవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో సభ్యులు ఆరోపించారు.కౌన్సిలర్ ఖయ్యూబేగ్ మాట్లాడుతూ గోడలకు బొమ్మలు వేసి నిధులు దోచి పెట్టారని దేశ సంపదను ఈస్టిండియా కంపెనీ దోచుకుపోయినట్లు, సిద్దిపేట గుత్తేదారులు అందినంత మేరకు పురపాలికలో నిధులు దండుకుపోయారని ఆరోపించారు. 1300 కోట్లతో జరిగిన అభివృద్ధి పనులలో 200 కోట్లు మాత్రమే పనులు జరిగాయని పేర్కొన్నారు.గ్రీన్ బడ్జెటులో భారీ అవినీతి చోటు చేసుకున్నాట్లు తెలిపారు. హైదరాబాద్ రోడ్డులో చెట్లకు రింగులు పెట్టినందుకు సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారన్నారు. కొన్ని పనులకు క్యూసీలు లేకుండా, ప్రీ-అడిటు లేకుండా బిల్లులు చెల్లించారని, తర్వాతనే ఆడిటు చేయించారని పేర్కొన్నారు. సమావేశంలో పలు అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా నిధులు కేటాయించడంతో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయన్ని చట్ట విరుద్ధంగా నిధులను ఖర్చులు చేశారన్నారు.చర్లపల్లి అర్బన్ పార్కు, సమీకృత మార్కెటు నిర్మాణాలకు కౌన్సిల్ అనుమతి కంటే అధనంగా రెండు రెట్లు నిధులు ఖర్చు చేశారని వాటిని తిరిగి కౌన్సిల్ అనుమతి తీసుకోలేదన్నారు. హరితహారంలో అవినీతి చోటు చేసుకున్నదని. అత్యవసర పనుల పేరుతో కొటేషన్లతో నిధులను కొల్లగొట్టారని ఆరోపించారు. తప్పు చేసిన అధికారులను వదలమని హెచ్చరించారు. కలెక్టర్, మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకుపోయి విచారణ చేయిస్తామన్నారు. బిజెపి పార్టీ మున్సిపల్ ఫ్లోర్లైడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ కౌన్సిల్ కు సంబంధం లేకుండా చేపట్టిన పనుల్లో అవినీతిపై విచారణ చేయించాలని డిమాండ్ చేయించారు. అండర్ డ్రైనేజీ నీళ్ల బాటిలతో చెత్తచెదారులతో నిండిపోయింది అని కాంట్రాక్టర్ శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవికాలం సంభవించడంతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్మశాన వాటిక లలో నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు.ప్రధానంగా గత రెండేళ్లల్లో పురపాలికల్లో చేపట్టిన సుందరీకరణ పనులు, హరితహారం,

మిగతా 2లో

సూర్య



# ఇంటింటికి పోలియో చుక్కలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మూడవ తారీకు పోలియో ఆదివారం రోజు పోలియో చుక్కలు వేయించనటువంటి పిల్లలకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తున్నట్లు మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోనీ చిన్నారులకు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తున్నారని, తద్వారా చిన్నారులు అంగ వైకల్యం నుండి కాపాడబడతారని, కావున పోలియో చుక్కలు వేయించని తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలియోను తరిమికోట్టాలన్న ఉద్దేశ్యంతో సోమవారం భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 8వ వార్డులోని వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి తన వార్డులో మిగిలి ఉన్న చిన్నారులను వెతికి పట్టి సిబ్బందిచేత మరి పోలియో చుక్కలను వేయించడం జరిగినది. ఈ సందర్భంగా మాటలాడుతు తన 8వ వార్డులో ఒక్క పోలియో మహ్మరిని పారదోలడమే తన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమములో అంగన్ వాఢీ టీచర్ నాగమణి, ఎఎన్ఎం ప్రేమలత,శోభ తదితరులు పాల్గోన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలంలోని పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ .కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. సోమవారం మాల్ పిహెచ్సి పరిధిలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా కృషి చేయాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. డాక్టర్ .వంశీ, చారి ,అమృతమ్మ, హాస్పిటల్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

# జోరుగా సాగుతున్న మట్టి దందా

(మొదటిపేజీ తరువాయి)

స్పందించి సర్వే చేసి గుట్టపైన ప్రభుత్వ భూముల చుట్టూ హద్దు రాళ్ళు పాతించాలని రైతులు కోరుచున్నారు.హద్దులు గుర్తించి రాళ్లు పాతించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.వెంటనే క్షేత్ర పరిశీలన చేసి ప్రభుత్వ భూమినీ ఆక్రమించకుండా మట్టి దందా చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.గ్రామాల గుండా మట్టి టిప్పర్లు ఇష్టానుసారంగా తిరుగుతుండడంతో గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు,రోడ్డు వెంట వెళుతున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి మట్టి దందాను అరికట్టి అటు రైతులకు ఇటు ప్రయాణికులకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలనికోరారు.

# మున్సిపాలిటీ నిధులు దుర్వినియోగం

(మొదటిపేజీ తరువాయి)

కౌన్సిల్ అనుమతి లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులుపై సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కౌన్సిలర్ల డిమాండ్ మేరకు కౌన్సిల్ దృష్టికి రాని పనులపై కలెక్టరు. మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకుపోయి విచారణ చేయించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ సయ్యద్ ముస్తాబామ్మద్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భారతప్రదాని మోడీ చట్టసభలలో

# మహిళలకు 33శాతం రిజర్వేషన్

### – బుల్లెట్ మాధురి చంద్ర



భువనగిరి మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని యాదాద్రిభువనగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర అధ్వర్యంలో భువనగిరి పట్టణంలో పెద్ద ఎత్తున్న మహిళలు మరియు విద్యార్దులచే స్దానిక బాబు జగ్జీవన్‌రావు చైరస్తా నుండి ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లెట్ మాధురి మాటలాడుతు" నారి శక్తి వన్ దన్ మారథాన్"కార్యక్రమములో భాగంగా ఈ ర్యాలిని నిర్వహించడం జరిగినదని తెల్పారుభారత ప్రదాని నరేంద్ర మోడీ చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించినారని తెల్పారు. ఈ సందర్బంగా మహిళలు రాజకీయంగా కూడ ఎక్కువ అవకాశాలు అందుతాయని తెల్పారు. ఈ కార్యక్రమములో లక్కాకుల మాధవి,ఎంజాల మల్లిక,ఎడ్ల అనిత రెడ్డి, బురుగు రాణీ రాంరెడ్డి,ఆరుట్ల స్వామి,చిత్రలేఖ,మౌనిక,అర్చన,ప్రవళిక,బిజెపి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్ రావు,కార్యదర్శి ఉడుత భాస్కర్,ఆకుతోట రామకృష్ణ, రమేష్,కోటీ,కల్లూరి జహంగీర్,మంగు నరసింహ, సుధాకర్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

### – అంగన్‌వాఢీ టీచర్ భాగ్య



భువనగిరి మేజర్‌న్యూస్ః నేటి రాకెట్ యుగంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని అంగన్‌వాఢీ టీచర్ భాగ్య అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో భాగంగా మండల పరిదిలోని చందుపట్ల గ్రామములోని అంగన్ వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ వైదేహి ఆద్వర్యంలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్బంగా మాటలాడుతు మహిళలు హెల్‌లైన్స్‌ను ఉపయోగించుకోవాలని తెల్పారు. అందుకు 181,1098,14567, 100, 110 నెంబర్ల గూరించి అవగాహన కల్పించారు. అవసరమైనప్పుడు ఈ నెంబర్లను ఉపయోగించుకోవచ్చునని తెల్పారు. నేడు మహిళలు ధైర్యంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని తెల్పారు. అనంతరం అంగన్‌వాఢీ కేంద్రంలో పెంచుతున్న మెంతుకూర గురించి వివరించారు.పేరటిలలో ఆకు కూరలను పెంచుకోవాలని అన్నారు.అదేవిదంగా అంగన్‌వాఢీ పెరటిలో అంగన్ వాఢీ టీచర్ భాగ్య,చిన్నారులతో కలసి పెంచుతున్న మెంతి గింజలతో "మహిళ దినోత్సవం"అనే ఆకృతిని చూసి అభినందించారు. ఈ కార్యక్రమములో లక్ష్మీ,యమున,ఆరోగ్య సిబ్బంది సంధ్య,మంగ,సునిత,తులసి,తల్లులు పాల్గోన్నారు.

# తాజ్పూర్ గ్రామములో ఎన్‌ఆర్‌జిఎస్ నిధుల నుండి సీసీ రోడ్డు నిర్మాణ

భువనగిరి మేజర్‌న్యూస్ః కాంగ్రేస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గ్రామాలు అభివృద్ధి దిశగా పలు పనులను ప్రారంబించినది. అందులో భాగంగా మండల పరిదిలోని తాజ్పూర్ గ్రామములో ఎన్‌ఆర్‌జిఎస్ నిధుల నుండి గ్రామములో



గ్రామములో సీసీ రోడ్లను ప్రారంబించారు. ఈ సందర్బంగా గ్రామస్దులందరు తమ గ్రామములో సీసీ రోడ్డు అవుతున్నందుకు స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. కాంగ్రేస్ పార్టీతోనే గ్రామాలు అబివృద్ధి చెందుతాయని ప్రజలు అంటున్నారు.

# 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రేస్ ప్రభుత్వం

### – అతహర్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఎన్నికల ముం దు కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటి "పథకాలలో భాగంగా ఉచిత కరెంట్ పథకంను అమలు చేస్తామని చెప్పి నేడు ఇచ్చిన హామీకి కట్టుబడి 200 యూనిట్ల కరెంట్ వినియోగదారులకు చితంగా అందిస్తుందని అతహర్ తెల్పారు. బీఆర్ఎస్ పాలనలో పేద బ్రతుకులు ఆగమ్యగోచరంగా ఉండేవని,అదే కాంగ్రేస్ ప్రభుత్వం రాగానే పేదల కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెల్పారు. ఆరు గ్యారంటిలలో ఇప్పటికే 4 హమీలను అమలు చేస్తున్నారని తెల్పారు.కాంగ్రేస్ పార్టీ చెప్పింది చేస్తుందని,చేసినది చెప్పుతుందని తెల్పారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఎక్కువ మంది లబ్దిదారులు

## దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యలయంలోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మత్స్యశాఖ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్లు తదితర శాఖల ద్వారా చేతివృత్తుల వారికి ఇచ్చే యూనిట్లకు సంబంధించి వారికి అవగాహన కల్పించి మరింత ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆయా శాఖల అధికారులు ఈ విషయంలో సంబంధిత చేతి వృత్తుల వారికి విస్తృతంగా తెలియ చెప్పాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





# నాగార్జునసాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

## బుల్లెట్‌ను ఢీ కొట్టిన డిసిఎం వాహనం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : సాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు చింతపల్లి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం. సోమవారం కుర్మపల్లి గ్రామానికి చెందిన సమ్మిడి పాండురంగారెడ్డి (68) చింతపల్లి మండలం, టీఎస్ 07 హెచ్‌యు 1318 నెంబర్ గల బుల్లెట్ పైన హైదరాబాద్ నుండి తన స్వగ్రామం కుర్మపల్లీకి వస్తుండగా మార్గ మధ్యలో మధనా పురంకు చేరుకోగానే ఎదురుగా టీఎస్ 07 యుసి 0264 నెంబర్ గల డీసీఎం ఎదురుగా వచ్చి ఢీకొట్టడం వల్ల తల ముందు బలమైన గాయం తగలడం వలన అక్కడక్కడే చనిపోయాడు. మృతుని భార్య విజిత రెడ్డి ఫిర్యాదు మేరకు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీసీ రోడ్లు ప్రారంభించిన పోదిల శ్రీనివాస్ కృష్ణవేణి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డుని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మాజీ వైస్ ఎంపీపీ పొదిల కృష్ణవేణి, లీగల్ సెల్ చైర్మన్ కంచుకొమ్ముల శ్రీనివాస్ మండల స్థాయి నాయకులు బండి నాగేశ్వరరావు, బండి నరసింహారావు, కోరబోయిన రామయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గోపగాని హనుమంతు, పెద్దింటి రామ్మూర్తి , కలకొండ హరీష్, గొడుగు హనుమయ్య, పసుపులేటి అజయ్, కలకొండ భిక్షం పాల్గొన్నారు.

# క బడ్డీ మెన్ అండ్ వుమెన్ పోటీల పాంప్లెట్ ఆవిష్కరణ

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః
సోమవారం హైదరాబాద్ నందు మేళ్లచెరువు మండల కేంద్రంలో ఈ నెల 8న జరగబోవు మహాశివరాత్రి పండగ సందర్భంగా మొట్టమొదటి సారిగా రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డి మెన్ అండ్ వుమెన్ పోటీల పాంప్లెట్ ఆవిష్కరణ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మాత్యులుచే పోశం వీరారెడ్డి ఐఆర్‌ఎ రియాలిటీ, కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కబడ్డీ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు, క్రీడాకారినులు పాల్గొననున్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ పార సీతయ్య, డాక్టర్ సైదా నాయక్, పాలూరి సత్యనారాయణ, కంబాల ప్రసాద్, దాసు, చింతలపాటి శేఖర్, వెంకట్రావులు ఘనంగా సన్మానించారు.

# కోదాడకు చేరుకున్న అయోధ్య రామ మందిరం తలంబ్రాలు





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : అయోధ్య రామ మందిరం తలంబ్రాలు కోదాడకు చేరుకున్నాయి. 18వ వార్డులో ఝాన్సీ ఆధ్వరంలో తలంబ్రాలను ఊరేగించారు. కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు, నాగుబండి నళిని, పందిరి రఘు, ఉప్పగండ్ల సరోజ శ్రీనివాస్, శివ చటర్జీ, సత్యవతి, నారాయణ నాయక్, నల్లూరి రవి, నందూరి సత్యనారాయణ రాజు, వెంకటరెడ్డి, లక్ష్మి, జీవన్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవానికి ముస్తాబుతున్న సీతారామచంద్రస్వామి ఆలయం






కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : రామలక్ష్మీపురం గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయం కళ్యాణ మహోత్సవానికి ముస్తాబుతున్నది. రేపు సీతారాముల కళ్యాణం జరుగుతుందని ఆలయ చైర్మన్ అన్నెం చిన వెంకటరెడ్డి తెలిపారు. 13వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ టికెట్ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలి

## యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లింగస్వామి



నాగారం, మేజర్‌న్యూస్ ః భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని నాగారం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దాసరి లింగస్వామి యాదవ్ సోమవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గడిచిన 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుల పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన, నిరుద్యగ యువత పక్షాన అండగా నిలిచారు. ఇలా ఎన్నో కేసుల పాలై పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్నారు. ఇలాంటి యువ నాయకుడికి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తే అఖండ విజయం సాధించి ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా యువతకు అండగా ఉంటారని అన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో పి. అమరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో గుర్రం కవిత ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఇట్టి ఎన్నికకు కౌన్సిల్ సభ్యులు 1/2 వంతుగా అనగా 6 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉండగా పదిమంఇ హాజరు కావడం వలన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న గుర్రం కవితను చైర్‌పర్సన్‌గా ప్రతిపాదించగా, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య బలపరచడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ఏడవ వార్డు కౌన్సిలర్ తీపిరెడ్డి సావిత్రి, పదవ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి గౌర్హాజరు కావడం జరిగింది. అనంతరం చైర్మన్ కవిత లక్ష్మి నరసింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజల సమన్వయంతో పనిచేసి మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తొడ్పడనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా పనిచేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో మోత్కూర్ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయించడానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. గత పాలకుల ఏకపక్ష ధోరణి అహంకారం అరాచకాలు ఎక్కువ కావడంతో విసుగు చెందారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ

# నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ నూతన చైర్మన్‌గా శాగం రెడ్డి శంబిరెడ్డి, పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపిపి కోట్టే పద్మ సైదేశ్వరరావు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పద్మ గోవింద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి భాస్కర్ రెడ్డి, ఎంపిటిలు మార్పిటి అచ్యుత్, బండారుపల్లి రామకృష్ణ, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు దేవస్థానం ఈవో గుజ్జుల కొండ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహాశివరాత్రి పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

# ఘనంగా గుండు వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గుండు వెంకటేశ్వర్లు 51వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం చెరువుగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పరిసర ప్రాంతాల్లో కేక్ కట్ చేసి అదేవిధంగా పానగల్లు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరము తన మిత్రులు, అభిమానులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, వారి మిత్రబృందం జి.వి.బి.ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జివిబి మాట్లాడుతూ ఎల్లప్పుడూ నా కుటుంబం నా కులం నా బీసీలు వర్గాల కోసం నా జీవిత కాలం అహర్నిశలు పనిచేస్తానని తెలియజేశారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేస్తానని మాట ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్ర మంలో మహేశ్వరం గోపాల్, భూతం వెంకటయ్య, మిర్యాల రవి, తులం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాత సహకారంతో రామోజీ ఫిలింసిటీని సందర్శించిన విద్యార్థులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : దాత సహకారంతో రామోజీ ఫిలిం సిటీనీ సందర్శించి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని ప్రధానోపాధ్యాయులు ఉప్పుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని అలుగునూర్ గ్రామానికి చెందిన దాత కాస నరేందర్ సహకారంతో గత రెండు సంవత్సరాల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రామోజీ ఫిలింసిటీకి వెళ్లి సందర్శించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ఆదివారం 45 మంది విద్యార్థులతో రామోజీ ఫిలిం సిటీకి వెళ్లి సందర్శించి వచ్చినట్టు తెలిపారు.దాత కాస నరేందర్‌కు పాఠశాల తరఫున, విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర మహేందర్, పళ్ళా సుదర్శన్, మాజీ చైర్మన్ బంటు యాదగిరి, వెంకటరత్నం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో

# మెగా బస్తీ సావర్కర్ అభినవ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రామన్నపేట పట్టణ కేంద్రంలోని 13.14వార్డులలోనీ ఎస్సీ కాలనీలో మెగా బస్తీ సంపర్క్ అభినవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశం పురోగతి చెందుతుందని అభివృద్ధి చెందుతున్న దేశాలలో భాగంగా భారతదేశాన్ని నిలిపిన ఘనత నరేంద్ర మోడీదని అన్నారు. రానున్న పార్లమెంట్



ఎన్నికల్లో బిజెపి పార్టీ దేశంలో 370 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందని,తెలంగాణలో అత్యధిక స్థానాలను గెలుపొందించాలని, ఆయన అన్నారు. విశ్వకర్మ యోజన టీంని చేతి వృత్తుల వారు అందరూ ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని ఆయన కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కు టికెట్ ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం ఆయన చేశారు. భువనగిరి పార్లమెంట్ ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించవలసిందిగా, నకరకంటి మొగులయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి నాయకులు దంతూరి సత్తయ్య,ముగ్గు నరసింహ, బట్టే రమేష్,ముత్యాల స్వామి, గాదె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నిధానపల్లి గ్రామంలో సోమవారం ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు, గ్రామంలో జాబ్ కార్డు ఉన్న ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరై పనులను సద్వినియోగం చేసుకోవాలని, ఆయన అన్నారు. పనులు చేపట్టిన రైతులు పనులు పూర్తి చేసుకోని వర్షాకాలం వచ్చేవరకు పంటలు సాగు చేసుకోని అభివృద్ధి చేసుకోవాలని, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్ అన్నారు. ఎంపిఓ అంజిరెడ్డి, ఏపిఓ పున్న వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి, సుమన్, ఫీల్డ్ అసిస్టెంటు, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

# ఎస్సారెస్పీ నీటిని 15 రోజుల వరకు విడుదల చేయాలి

## కొలిశెట్టి యాదగిరిరావు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని వారాని కాకుండా 15 రోజుల వరకు పొడిగించి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొంటూ మాట్లాడారు .ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటిని వారానికి ఒకసారి విడుదల చేయడం ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందక పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఆత్మకూరు సూర్యపేట మండలాలకు నీరు వారం రోజులకొకసారి ఇవ్వటం ద్వారా చివరి వరకు నీరు చేరుకోలేక పోతున్నాయని అన్నారు. స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు జోక్యం చేసుకొని 15 రోజుల వరకు నీటి విడుదల కొనసాగించాలని అన్నారు. ఇప్పటికి అనేక మంది రైతులు కాలువ ద్వారా వచ్చే నీటిని ఆధారం చేసుకుని కొన్ని వందల ఎకరాల భూములను సాగు చేసి వరి పొలాలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి. ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్. రైతు సంఘం సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్, ఉప్పలయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, నాగయ్య, సోమయ్య పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి

## డిసిహెచ్ ఎస్.మాతృనాయక్



మర్రిగూడ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముప్పై పడకల దవఖానాలో త్వరలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని డిస్టిక్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ డాక్టర్ మాతృనాయక్ అన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ హాస్పిట ల్ని విజిట్ చేసి ప్రజలకు వైద్యం చేశారు. సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. 14 మంది రెగ్యులర్ స్టాఫ్ నర్సులను నియమించినట్లు డాక్టర్ మాతృనాయక్ తెలిపారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజు 250 నుంచి 300 మంది అవుట్ పేషంట్ వస్తున్నట్లు తెలిపారు. పేషంట్ అత్సవసరాన్ని బిటిట ఎక్రే్స, ల్యాబ్ ఈసీజీ, వంటి టెస్టులు అందుబాటులో ఉఆన్నయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# సమ్మిడి పాండు రంగారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం, కుర్మపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మిడి రవి శంకర్ రెడ్డి తండ్రి సమ్మిడి పాండు రంగారెడ్డి మధ్యాహ్నం మదనాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు, విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కుర్మపల్లిలో వారి స్వగృహం నందు లిపాండు రంగారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుమారుడు రవిశంకర్ రెడ్డిని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట అధ్యక్షుడు నాగభూషణం, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నరేంద్ర ప్రసాద్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ చెందిన కానమోని నీలిమ శంకర్ కుమార్తె చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల శేఖర్, డి.శేఖర్, దుబ్బాకుల మదార్, ఎంపీటీసీ. వసంత్, కురుమేడు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ జంగయ్య, వార్డ్ నెంబర్లు అయోధ్య, రాములు, పార్వతమ్మ తదితరులు ఉన్నారు.



# మానెపల్లి వజ్రాల వ్యాపారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**– బర్రె జహంగీర్**



భువనగిరి, మేజర్‌న్యూస్ ః శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి దళితులకు సంబందించిన అసైన్డ్‌మెంట్ భూములలో నిర్మాణం చేపట్టిన మానెపల్లి వజ్రాల వ్యాపారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి అని భువనగిరి మున్సిపాలిటి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఈ సందర్బంగా బర్రె జహంగీర్ జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగేకు వినతి పత్రం ఇచ్చి మాటలాడుతు ఇటివల శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంనకు ఉయోగించిన భూములు గతంలో దళితులకు ఇచ్చినవి అని,వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోద్ చేసి,అట్టి దళితులకు నేటి మార్కెట్ రేటు ప్రకారం ధరలు ఇప్పించాలని ,దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఇట్టి భూములు భువనగిరి మండల పరిదిలోని పగిడిపల్లి గ్రామానికి చెందిన దళితులకు చెందినవి అని,అట్టి భూములలో వజ్రాల వ్యాపారి అతని కుమారులు కలసి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణాలను చెపట్టడం జరుగుతుందని తెల్పారు. దళితుల జీవనోపాధి కోసం అప్పటి ప్రభుత్వాలు అట్టి భూములను ఇవ్వడం జరిగినదని తెల్పారు. సర్వే నెంబర్ 61,62,63 9రైల్వే ట్రాక్)లోకి పోయినది. మరియు సర్వే నెంబరు 34,75,76,86,100,114,126లో ఎన్ని ప్రభుత్వ భూములు కలవో సంబందిత అధికారులచే సర్వే చేయించాలని కోరారు. అట్టి గుడి నిర్మాణంలో భూములు కోల్పోతున్న దళితులకు న్యాయం చేయాలని కోరారు. లేనిచో దళితులతో కలసి రాబోయో రోజులలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెల్పారు.

## ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం పనిచేస్తున్న

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెంట మేముంటాం

**మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న**

**మునుగోడు ప్రజల దాహం తీర్చిన మంత్రి కోమటిరెడ్డికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు**

**రాబోయే మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వాలి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలు తెలుసు కొని సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంట మేముంటాం అని మునుగోడు మేజర్ గ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యేగా రాజగో పాల్ రెడ్డి గెలిచిన కానుండి నిత్యం మునుగోడు నియో జకవర్గం అభివృద్ధి పై దృష్టి సారించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారుల దోపిడి విధానానికి అడ్డుకట్ట వేశారన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలించి ప్రజల ప్రాణాలకు హాని కలవకుండా చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ నుండి కొత్తగా వేసిన మంచినీటి పైపులైను దోమలపెల్లి వద్ద నిలిచి పోయిన లైనును జిల్లా మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను, కాంట్రాక్టర్‌లకు ఆదే శాలు జారీ చేసి అక్కడి లైను దోమలపెల్లి వద్ద ఉన్న పాత పైపులైనుకు నీటిని కలిపి, నీటి శాతం పెంచి మునుగోడు ప్రజల దాహం తీర్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు ప్రజల సమస్యలు కోసం అసెంబ్లీలో గొంతెత్తి పోరా డుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మంత్రివర్గ విస్తరణలో సీఎం రేవంత్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే మునుగోడు నియోజకవర్గం సస్యశ్యామల అవుతుందని తెలిపారు. మునుగోడు మం డల కేంద్రానికి నలుమూలలా రోడ్డు విస్తరణ పనులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు మునుగోడుకు 30 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కింద నిధులు కేటాయించి నందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## దక్షిణేశ్వర స్వామి దేవాలయంలో

# మాయ దశరధ, చందా మహేందర్‌కు సన్మానం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః సోమవారం భువనగిరి పట్టణంలోని దక్షిణేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా భువనగిరి మున్సిపాల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన బిజెపి ఫ్లోర్ లీడర్ మాయ దశరధను మరియు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తాను ఆలయ కమీటి చైర్మన్ రత్నాపురం శ్రీశైలం,కౌన్సిలర్ బలరాం,ఆలయ అర్చకులు గోవర్దన్ స్వామి వారి ప్రసాదంను,శాలువాను బహుకరించారు. అర్చకులు స్వామి వారి ఆశీర్వాదంను అందజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీశైలం మాటలాడుతు ఈనెల 8వ తేదిన శుక్రవారం మహాశీవరాత్రి సందర్బంగా ఆలయంను సర్వంధర సుందరంగా ముస్తాబు చేయడం జరుగుతుందని,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండ అన్ని జాగ్రత్తలు తీసుకోవాడం జరుగుతుందని తెల్పారు. ఈ సందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామి వారి ఆశీర్వాదంలు తీసుకోగలరని కోరారు. శనివారం 9వ తేదిన స్వామి వారి ఉత్సవ ఊరెగింపు పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నామని తెల్పారు. ఈ కార్యక్రమములో ఆలయ కమీటి ఉపాధ్యక్షులు రత్నాపురం శ్రీరామ్‌చాలయ కమీటి కార్యదర్శిలు హరీష్, బాబు, మైలారం బాలకిషన్,సతీష్,శివప్రసాద్ పాల్గోన్నారు.

# శాంతీ ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవలు

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ ః సోమవారం నల్గొండ పట్టణంలో నల్గొండ క్రిస్టియన్ యూత్ తరుపున నిర్వహించిన శాంతి ర్యాలీలో అన్ని చర్చిలలో ఉన్న పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులందరూ ఈ యొక్క ర్యాలీలో పాల్గొనడం జరిగింది. దేశంలో నలుమూలల జరుగుతున్న క్రైస్తవుల మీద దాడులను ఖండిస్తూ ఈ యొక్క ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇలాంటి దాడులు చేయడం సరైన పద్దతి కాదు దేశంలో అన్ని మతాలకు రాజ్యాంగం కల్పించిన స్వాతంత్ర హక్కు ఉంది. ఇలాంటి చర్యలకు పాల్పడినవారిపై చట్టరిత్యీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో సినియర్ కాంగ్రెస్ నేతలు రేఖల భద్రాద్రి, అశోక్ సుందర్, మేడి లక్ష్మయ్య, దున్న ప్రేమ్, దుబ్బాసీ ప్రేమ్ కుమార్, రొయ్య కిరణ్, టి. ప్రవీణ్, దుబ్బ ప్రదీప్, పాస్టర్లు మోసెస్, క్రిస్టఫర్, సమర్పన్ కుమార్ నల్గొండ క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా పోటీలు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః రానున్న అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా జిల్లా మహిళ శిశు వికలాంగుల వయోవృద్దుల శాఖ,జిల్లా మహిళ సాధికారత కేంద్రం వారు భువనగిరి ప్రాజెక్ట్‌లో భాగంగా భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్దులకు 3వ రోజున డ్రాయింగ్,వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో భువనగిరి సీడీపీవో స్వరాజ్యం,జిల్లా మహిళ సాధికారత సభ్యులు హర్ష,సైపర్‌వైజర్లు పద్మ,నర్మద,కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఉదయకాల విజ్ఞాపన గొలుసు ప్రార్దనలు

**– క్రిస్టాపర్**



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ ః ప్రభుతవైన యేసు క్రీస్తుకు ఆదివారం విశ్రాంతి దినం కావడంతో, ప్రపంచంలోని క్రైస్తవులు ఆదివారంనా విశ్రాంతి దినంగా పరిగణించి, చర్చీలకు పోయి ప్రార్దనలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ ఆదివారం ఒగ్గు క్రిస్తపర్ గృహంలో దేవునికి ఘనత,మహిమకరంగా ప్రార్దనలు నిర్వహించారు. ఈ ప్రార్దనలలో దైవ జనులు ఏలియా, శాంసన్, జీవరత్నం, క్రిస్టోఫర్,విజయరాజు,సుధాకర్,శ్రీను,సైమాన్,యాదయ్య పాల్గోన్నారు.

# కలెక్టరేట్ ఎదుట వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం



మునగాలమేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆత్మహత్య ప్రయత్నంకు ఒడిగట్టిన వృద్ధ దంపతుల సంఘటన అందరిని కలచి వేసింది. బాధితులు తెలిసిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన పిడమర్తి వివాహం చేసుకొని 2002లో రోడ్డు ప్రమాదంలో మరణించారు. భర్త చిరంజీవి మరణించడంతో కోడలు బొమ్మన బోయిన రజినీకి డిజిపి కార్యాలయం హైదరాబాదులో జూనియర్ అసిస్టెంట్లా ఉద్యోగం ఇచ్చారు. 2023న వయెవృద్దులైన రజిని జీతం నుంచి ప్రతినెల 5000 ఇచ్చేలా నిర్ణయించారు. అలాగే చిరంజీవికి ఉన్న ఆస్తిలో ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌ను మూడు వాటాలుగా తీర్మానించి ఒక వాటా చిరంజీవి తల్లిదండ్రులకు, మరో అమ్మాయికి, ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగం రజినీకి ఇచ్చేలా ఒప్పందాలు చేశారు. ఈ ఒప్పందానికి అంగీకరిస్తూ రజిని సంతాకాలు చేసినప్పటికీ అమలు చేయకుండా తానను ఎవరు ఏమీ చేయలేరని ఎలాంటి బెనిఫిట్స్ మీకు ఇవ్వలేనని దిక్కున చోట చెప్పుకోవాలంటూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. మనమరాళ్లను కూడా చూడకుండా కులం పేరుతో దూషించి మమ్మల్ని ఎన్నోసార్లు ఇంటి నుంచి బయటకు గెంటి వేసిందని రిక్షా తొక్కి కాయ కష్టం చేసి చదివించి ప్రయెజకుడ్ని చేసిన కొడుకు ఉద్యోగం సాధించి కానరాన్ని లోకాలకు వెళ్లాడని ఇప్పుడు మాకు దిక్కు ఎవరని ప్రశ్నించారు. తిండి కూడా లేని నిరుపేదలమని మా యందు దయవుంచి జీవన భృతి కల్పించాలని వారు జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులను వేడుకున్నారు.

# చిన్నారిని దీవించిన ఎంపీపీ

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో పాలోజు సైదాచారి, వాణిల కుమార్తె పుట్టువెంట్రుకల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించిన మేళ్లచెరువు ఎంపిపి కోట్టె పద్మ సైదేశ్వర రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య, రంగిశెట్టి వెంకయ్య.

# దేశాభివృద్ధికి చిన్నారులే ప్రగతి రథచక్రాలు

**- క్రమశిక్షణ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు - బచ్‌పన్ స్నాతకోత్సవ వేడుకలో రీజినల్ డైరెక్టర్ రూపారెడ్డి**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్‌కాలనీలోని బచ్‌పన్ స్కూల్‌లో బచ్‌పన్ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్‌రెడ్డి, కె. రూపారెడ్డి, వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్స్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధులు శ్రీ మతి రూపారెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఈ చిన్నారులే ప్రగతి రథచక్రాలని, బాలలే రేపటి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులని, వీరి చేతుల్లోనే దేశ పురోభివృద్ధి ఉందన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, గురువులకు తద్వారా దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ వేడుకలలో బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ అడ్మిన్ బృందం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని బచ్‌పన్ స్నాతకోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ కలిసిన ఏఐటియుసి నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్.: రాష్ట్రంలోని గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందికి గత 4 నుండి 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ కు ఏ టి సి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో 2023 జులై, ఆగస్టు నెలలో కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేయటం జరిగింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలన్నింటిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో నాడు సమ్మె విరమించామన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరికి జీవిత బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు కల్పిస్తామని మెమో నెం.4978/సిపిఆర్ఈ ఆర్ఇ/డి2/2019'1, తేది:14.08.2023 నాడు మెమో అన్ని జిల్లాల డిపిఓ గారలకు పంపించటం జరిగింది. కానీ నేటికి అనేక జిల్లాల్లో జీవిత బీమా సౌకర్యం కల్పించకపోవటంతో జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో ట్రాక్టర్ మరియు ఇతర ప్రమాదాల్లో కార్మికులు మరణించటం జరిగిందిని తెలిపారు. కానీ వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి బీమా సౌకర్యం అందలేదు. అదే విధంగా కార్మికులందరికి 1వ పే కమీషన్ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ప్రకారం రూ.19వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జి.ఓ.నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని, జి.ఓ.నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలన్నింటిని యధావిధిగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి కూడా 5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, కార్మికులందరికి ఇయస్ఐ, పిఎఫ్, వారాంతవు, పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామ పంచాయితీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవాలని, ట్రాక్టర్ డ్రైవర్లందరికి పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతల యూనిఫాం, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు యం.డి.యూసుఫ్, కె.జయచంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్, టి.నర్సింహ్మారెడ్డి అధ్యక్షులు, బి.వెంకటరాజం, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటాం

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రమాదవశాత్తు మృాఎతి చెందిన సెంట్రింగ్ కార్మికుడు నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హామీ ఇచ్చారు. మూసాపేట వాస్తవ్యుడైన సెంట్రింగ్ కార్మికుడు జి నారాయణకు కరెంట్ షాక్ తగలడంతో గత నెల ప్రమాదవశాత్తు మృాఎతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని కలవగా బిల్డర్ తో మాట్లాడి 15 లక్షల రూపాయలను నారాయణ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. దీంతో నారాయణ కుటుంబ సభ్యులు డబ్బులు ఇప్పించినందుకు కృాఎతజ్ఞతగా సోమవారం కుటుంబ సభ్యులు బండి రమేష్ ను కలిశారు.తమ కుటుంబాన్ని సకాలంలో ఆదుకున్నందుకు బండి రమేష్ తో పాటు కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, సయ్యద్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇప్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తరవున కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూము సంతోష్ కుమార్, విట్టల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు ర్మ్మే, నాగమల్లి, మూసాపేట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా నియమితులైన జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను సోమవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌కు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన కార్పోరేటర్ ఈటలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకుడు ఈటల ఆని, అలాంటి వారిని పార్టీ గుర్తించి అవకాశాలు కల్పించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కొంతం న వకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విషునవర్ధన్‌రావు, ఉపాధ్యయుల మోర్చా కన్వీనర్ భూపాల్‌రెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురామ్‌నేత, రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శరత్‌కుమార్, డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు చందు, రవిశంకర్, శంకరయ్యగౌడ్, శ్రీధర్‌రావు, జైపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాలు, పాండురంగారెడ్డి, చిత్రంజన్, సత్యనారాయణ, వెంకట్‌రావు, శివకుమార్, భరత్‌లాల్, రాజేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాంతారావు, రాజేందర్, రమేష్, సుధీర్, విజయ్, భరత్‌కుమార్, సురేష్‌కుమార్, ప్రేమ్‌కుమార్, బాను, సంజీవ తదితరులుపాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి

**వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాంచన సత్యనారాయణ గుప్తా**



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు కనీసము రెండు టికెట్లు కేటాయించాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారము వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో చంపాపేట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో పార్లమెంట్ ఎన్నికలు వైశ్యుల పాత్ర పై చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాచం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుండి పార్లమెంటులో వైశ్యులకు ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమన్నారు. రాజకీయపరంగా వైశ్యుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉద్యమకారునికి మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే వైశ్యులందరూ తప్పకుండా బి అర్ ఎస్ పార్టీ వెంట నడిచి అభ్యర్థిని గెలిపించేందుకు శాయశక్తుల కృాఎషి చేస్తామనీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. 2014 ,18, 23లో కాంగ్రెస్ పార్టీ ఒక ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని కేటాయించలేదని ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనైన కనీసం ఒక సీటైన కేటాయించాలి అని అన్నారు. కేంద్రంలోని బిజెపి పార్టీ కూడా ఎన్నికల్లో కనీసం రెండు సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు నంగునూరు రమేష్, రామ్ నరేష్, కాచం సాయి,కాచం స్మ్మ ,కోడుమూరి దయాకర్,బిల్దే శ్రీధర్, బచ్చు శ్రీనివాస్ గార్లపాటి జితేందర్, , శేఖర్, ప్రభు గుప్త ,ఉప్పల శ్రవణ్, పూర రమేష్, రావికంటి శ్రీనివాస్, అంజయ్య, వివిధ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడిచిన పేదలకు ఇల్లు లేకపోవడం దౌర్భాగ్యం

**-అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు కేటాయించాలి**

**- వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు - రాయబండి పాండురంగ చారి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : పొట్ట చేత పట్టుకొని కూటికోసం హైదరాబాద్ నగరానికి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇల్లు లేక ఇంటికిరాయిలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతు దుర్భర జీవితాలను గడుపుతున్నారని, ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి ఆవేదన వ్యక్తం చేశారు.

సోమవారం కొత్తపేట తెలంగాణ అమరవీరుడుసిరివురం యాదయ్య చౌరస్తా వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాయబండి మాట్లాడుతూ గత పాలకులు అరులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ప్రతి కుటుంబానికి ఇస్తామని చెప్పి మభ్యపెట్టిందని, ఇప్పుడున్న ప్రభుత్వం గత పాలకుల వలె మోసం చేయకుండా అర్హులైన వారందరికీ ఇంటి స్థలం ఇచ్చి నిర్మించి ఇవ్వాలని,ఈ నిరుపేదల వర్కర్స్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రజల పక్షాన గలమై ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించని ఎడల భవిష్యత్ కార్యాచరణ పేదల పక్షాన రూపొందిస్తామని రాయబండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్కర్స్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను ప్రసంగిస్తూ మనమందరం ఐక్యంగా మన హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు.ఈ సమావేశంలో రాజేశ్వరరావు, మధు ,దీపక్ రాజ్ ,అలీషా ,హైమావతి ,దీపక్ సంతు ,ఎల్లయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో

## బ్యాగులు, కలర్ కిట్లు పంపిణీ





చిలుకూర్ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని నారాయణపురం పాలే అన్నారం గ్రామాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తరపున నలబోలు సోమిరెడ్డి కుమారుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నారాయణపురం ప్రాథమిక పాఠశాలకు 85. పాలె అన్నారం ప్రాథమిక పాఠశాలకు 25 స్కూల్ బ్యాగులు, అప్సర కలరింగ్ కిట్లను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ఇన్ఫోసిస్ కంపెనీలో ఫైనాన్స్ మేనేజర్గా హైదరాబాద్ నగరంలో పనిచేస్తూన్నానని, విద్యార్థులు తమ కృషితో ఉన్నత విద్యావంతులుగా ఎదిగనప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల బోలు సంజీవరెడ్డి, తల్లిదండ్రులు నలబోలు సోమిరెడి పద్మావతి, నారాయణపురం స్కూల్ ప్రధానోపాధ్యాయులు యలగొడ శ్రీనివాస్, పాలె అన్నార ం స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. రఘు నాయక్, మాజీ సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి శౌరిక, ఉపాధ్యాయులు ఈ. కవిత, పి. శివరాం ప్రసాద్, వి. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేసిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబానికి అండగా కాంగ్రెస్

### మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



చివ్వెంల మేజర్ న్యూస్ః

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వట్టిఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చీమ వెంకన్న, సతీమణి ధనమ్మ ఆనారోగ్యంతో మృతి చెందింది. ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన దామోదర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరమార్శించారు. పదేండ్లు పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీని కాపాడిన కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలిగా రగామంలో ఎదిగిన ధనమ్మ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ వీరన్న నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నంద్యాల సోమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, వేముల చిన్న కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎల్క నర్సిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్




చివ్వెంల మేజర్ న్యూస్ః

ప్రజా పాలన సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 6 గ్యారంటీల అమలులోని గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల వివరాల సవరణలకు దరఖాస్తు, నూతన అభయహస్తం, దరఖాస్తు స్వీకరణకు ప్రజాపాలన సేవ కేంద్రాన్ని మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ మల్లేష్, సతీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

### అంజని సిమెంట్ ఫ్యాక్టరీ వైఖరితో

## రైతులను పట్టించుకోని కరెంట్ డిపార్మెంట్

### పంటలు ఎండిపోతున్నాయని మొరపెట్టుకుంటున్న రైతులు

చింతలపాలెం మేజర్ న్యూస్ః చింతలపాలెం మండల కేంద్రంలో అంజని సిమెంట్ లైన్ స్టోన్ పరిధిలో సర్వే నెంబర్ 388లో రైతులు దాదాపు 20 ఎకరాల్లో వరి పోలం పండిస్తున్నారు. ఆ ఊరి పొలాలకు నీరు అందకపోవడంతో గత సంవత్సరం 2023 మే నెలలో వీరం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పొలంలో బోర్ వేయడం దాని కలెక్షన్ నిమిత్తం రెండు కరెంటు డీడీలు తీసి ఎస్టిమేషన్ వేయించి స్తంభాలు వేయించిన తర్వాత వైరు లాగాల్సి ఉండగా అంజని సిమెంట్స్ వారు ఆబ్జెక్షన్తో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. అప్పటిదాకా రైతు వైపున కరెంట్ డిపార్మెంట్ ఆ తర్వాత అంజనీ సిమెంట్ యాజమాన్యానికి పూర్తిగా సహకరిస్తూ దాదాపు నెల రోజుల నుంచి ఇబ్బంది పెడుతున్నారని గత నెల ఫిబ్రవరి 12 తారీఖును ఏఈడిఈ లతో వినతి పత్రం ఇచ్చేందుక ట్రై చేయగా వారు ఫిల్డ్ చెక్ చేసి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. అనంతరం 12 తారీఖున ఏఈడిఈలతో వినతి పత్రం ఇచ్చేందుకు ట్రైచేయగా వారు ఫీల్డ్ చెక్ చేసి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. న్యాయం జరగకపోతే మైనింగ్ క్వారీ ముందు కరెంట్ డిపార్మెంట్ కి వ్యతిరేకంగా ధర్నా దిగుతామని రైతులు తెలియజేశారు.

### హైదరాబాద్ పబ్లిక్ స్కూల్కు ...

## గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

### ఈ నెల 11 చివరితేది

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః 2024-25 విద్యాసంవత్సరానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(రామంతాపూర్, భేగంపేట)లో 1వ తరగతి డేస్కాలర్ ప్రవేశం కొరకు అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 4వ తేది నుండి 11 తేది వరకు 5 గంటల లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యలయంలో దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటణలో తెలిపారు. గిరిజనాభివృద్ధి అధికారి కార్యలయంలో మాత్రమే ధరఖాస్తులు సమర్పించిన అనంతరం ఈ నెల 14వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు లాటరీ పద్దతిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థిని విద్యార్థులు 1-6-2017 నుండి 31-05-2018 మధ్య కాలంలో జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్భన్ వారికి 2 లక్షలు, రూరల్ ప్రాంతం వారికి 1లక్ష 50 వేల ఆదాయం మించి ఉండరాదని సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 08682-295715.

## గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృూఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్ను ఆర్బీఐ గవర్నర్గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృూఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృూఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్రాజన్ను, ఉర్జిత్పటేల్ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృూఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

## మహా మంచిమాట

కోదాడ, మేజర్న్యూస్ ః కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్దాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 21,33,980. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న గాయకుడు ఎస్.పి.చరణ్.

# అంగరంగ వైభవంగా శ్రీ లింగబసవేశ్వరుడి కళ్యాణం

## పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి కళ్యాణం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ సందిగారి బస్వయ్య,ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణలు,మంగళవాయిద్యలతో శ్రీ లింగబసవేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లింగబసవేశ్వర స్వామి కళ్యాణం తిలకించడానికి గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి అన్ని విధాలుగా వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్,భువనగిరి మార్కెట కమిటి మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,ఆలయ కమిటి ధర్మకర్తలు,నడికుడి వెంకటేష్,ఆలేటి బాలరాం,అల్వా గోపాల్ రెడ్డి,వంటల శ్రీశైలం,బుర్రి శివలింగం,గోరికంటి సుజాత,ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్‌రావు,గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామకృష్ణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆలేటి రాంకొండల్, బుర్రి బాలచందర్ గౌడ్,బుర్ర బిక్షపతి,తంతరపల్లి ప్రదీప్ గౌడ్, జమ్మిగారి జనార్ధన్,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష







కోదాడ, మేజర్ న్యూస్ : మోతె మండలంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించారు. నియోజకవర్గంలోని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చేందుకు, రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మోతెలో స్వస్తిక్ గార్డెన ఫంక్షన్ హాల్ ప్రారంభించారు. ప్రత్యర్థుల దాడిలో గాయపడిన మోతెకు చెందిన దోసపాటి నాగయ్యను పరామర్శించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణలో న్యూ ఇండియా లిటరసి ప్రోగాం కింద నిరక్షరాస్యులైన

# వయోజనులను గుర్తించి వారికి విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణలో న్యూ ఇండియా లిటరసి కార్యక్రమంపై ఆమె అధికారులతో సమావేశమయ్యారు. మొదటి సంవత్సరం జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆయా శాఖల ద్వారా చదువురాని 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారిని గుర్తించి వారికి ఆన్‌లైన్ లేదా మొబైల్ ద్వారా విద్యను అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యంగా మెప్మా డి ఆర్ డి ఓ తదితర శాఖల ద్వారా చదువురాని వయోజనులను గుర్తించాలని చెప్పారు. రెవిన్యూ అధనపు కలెక్టర్ జె శ్రీనివాస్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నిందితుడి ఇంటి ముందు బాధితకుటుంబం నిరసన



కోదాడ, మేజర్ న్యూస్ : యర్రవరం గ్రామంలో రోజారావు ఇంటి ముందు కళావతి అనే మహిళ తన సంతానంతో కలిసి టెంట్ వేసి నిరసన తెలిపారు. బాధిత మహిళ కళావతి తెలిపిన వివరాల ప్రకారం యర్రవరం గ్రామానికి చెందిన కళావతిపై ఇంటి ఎదురుగా ఉన్న రోజారావు గతంలో దాడిచేశాడు. ఆ సమయంలో పెద్దల సమక్షంలో వైద్య ఖర్చులు, పరిష్కారం నిమిత్తం డబ్బులు ఇస్తానని హామీ ఇస్తూ అగ్రిమెంట్ వ్రాసిఇచ్చాడు. అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుండడంతో చేసేదేం లేక ఇంటి ముందు నిరసన తెలిపినట్లు వివరించారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విలపించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సర్దిచెప్పారు. తనకు, తన ముగ్గురు సంతానానికి దిక్కెవరు అని వాపోయారు.

# ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## సీపీఎం మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ




చౌటుప్పల్ మేజర్ న్యూస్ః మున్సిపల్ కేంద్రంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ అన్నారు. చౌటుప్పల్ పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి ఆర్డీవోకి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారి నరసింహ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని లక్కారం చెరువులోకి బస్వాపురం ప్రాజెక్ట్ నుండి పిలాయిపల్లి కాలువ ద్వారా గోదావరి జలాలు అందించాలన్నారు. తంగడపల్లి చెరువులోనికి చర్లగూడెం ప్రాజెక్ట్ ద్వారా సాగు, త్రాగు నీరు అందించాలని కోరారు. పట్టణ కేంద్రంలోని అంగడి స్థలానికి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయటంతో పాటు, గాంధీ పార్క్ స్థలాన్నా సర్వే చేసి పార్కు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. మున్సిపల్ కేంద్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ బాలయ్య, మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు దండ అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, కమిటీ సభ్యులు పుష్కగుల శీను, బాండ్లపల్లి స్వామి, ప్రశాంత్, కలకుంట్ల శివ, శంకర్ రెడ్డి, కంచర్ల స్వామి, బొడ్డు రాజు, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, వీరమల్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.